

జాతి సంపదలు.. వారసత్వ కట్టడాలు

మన పూర్వీకులు కాపాడి మనకు అందించిన విలువైన సంపద వారసత్వ కట్టడాలు. ఇవి వైఎస్సార్ జిల్లాలో కూడా చెప్పుకోదగిన స్థాయిలో ఉన్నాయి. - 8లో



చికిత్స కోసం వెళుతూ అనంత లోకాలకు

అనారోగ్యానికి గురైన ఓ మహిళకు చికిత్స చేయించేందుకు వెళుతూ రోడ్డు ప్రమాదం జరిగి నలుగురు మృత్యువాత పడ్డారు. - 8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.74	రూ.90
రెండోరకం	రూ.50	రూ.72

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 200 మెట్రిక్ టన్నులు



పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	555	565
సీబీ	-	-

మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 305.24 కిలోలు



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ సోమ (సా॥)	సహర్ మంగళ (ఉ॥)
రాజంపేట	6.33	4.41
రాయచోటి	6.33	4.38
మదనపల్లి	6.35	4.40
పీలేరు	6.31	4.34

న్యూస్‌రీల్

నేడు స్పందన

రాయచోటి : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రంతోపాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాకు చేరిన 17750 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు



రాయచోటికి చేరిన ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు

రాయచోటి : జగనన్న విద్యాకానుకలో భాగంగా 2023–24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశించే విద్యార్థులకు అందించడానికి ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు జిల్లాకు చేరినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. ఆదివారం ఢిల్లీ నుంచి రాయచోటికి చేరిన డిక్షనరీలను డీఈఓ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల్లో ఆంగ్లభాష నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ డిక్షనరీలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. గత విద్యా సంవత్సరం నుంచి వీటిని ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు 17750 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు వచ్చాయన్నారు. అలాగే జూన్ 12 నాటికి జగనన్న విద్యాకానుక పూర్తి కిట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ మూల్యాంకనం

కడప ఎడ్యుకేషన్ : ఉమ్మడి వైఎస్సార్ జిల్లా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల సమాధాన పత్రాల మూల్యాంకనం ఆదివారం ముగిసింది. కడపలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈనెల 1న ప్రారంభించిన మూల్యాంకనం 18వ తేదీకి ముగియాల్సి ఉందని, అయితే అందరి సహకారంతో 16వ తేదీకే ముగించినట్లు ఇంటర్ ఆర్ఐవో రమణరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూల్యాంకనం ముగింపులో వైఎస్సార్ జిల్లా రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. మొత్తం 2,92,225 పేపర్లను మూల్యాంకనం చేసినట్లు చెప్పారు. న్నారు. బోర్డు ఆదేశాల మేరకు 14 వందల మంది సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. మూల్యాంకనం విజయవంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన సిబ్బందికి ఆర్ఐఓ ధన్యవాదాలు తెలిపారు.

న్యాక్ అక్రిడేషన్ గుర్తింపునకు చర్యలు

వేంపల్లె : ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళంలలో ఉన్న ట్రిపుల్ ఐటీలకు న్యాక్ అక్రిడేషన్ గుర్తింపు పొందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్జీయూకేటీ చాన్సలర్ కె.చెంచురెడ్డి, వైస్ చాన్సలర్ విజయ్‌కుమార్‌లు పేర్కొన్నారు.ఆదివారం ఇడుపులపాయలోని ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంప్‌లో సుమారు 100మంది అధికారులు, అధ్యాపకులతో అసెస్‌మెంట్ ప్రాసెస్ ప్రిపరేషన్ ఆఫ్ సెల్ఫ్ స్టడీ రిపోర్ట్ ఫర్ న్యాక్ అక్రిడేషన్ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీలు అభివృద్ధి చెందాలంటే న్యాక్ అక్రిడేషన్ గుర్తింపు ఎంతో అవసరమన్నారు. పూర్వ కమిటీ అడ్వయిజర్ డాక్టర్ కె.రమ, పూర్వ వైస్ చాన్సలర్, నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ కె.వియన్నారావు, న్యాక్ కో.ఆర్డినేటర్ ప్రొఫెసర్ మోహన్‌రావు, ఆర్జీయూకేటీ అకడమిక్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ హరినారాయణలు ప్రసంగించారు. ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన కళాశాల ఏర్పాటుకు భవనాల పరిశీలన

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణం పెద్ద రంగాపురం గ్రామ సమీపంలోని ఏపీ కార్ల్‌లో ఉద్యానవన కళాశాల ఏర్పాటుకు సంబంధించి భవనాలను ఆదివారం వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ వీసీ జానకీరాం పరిశీలించారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిని సీబీఐ అధికారులు అక్రమంగా అరెస్టు చేశారంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అరెస్టును నిరసిస్తూ ఉమ్మడి వైఎస్సార్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.



రాజంపేటటౌన్ : ఆకేపాటి ఆధ్వర్యంలో సీబీఐ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కడప ఏడురోడ్ల కూడలిలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న మేయర్ సురేష్‌బాబు తదితరులు

నిరసన జ్వాల

- వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టుపై భగ్గుమన్న ఉమ్మడి వైఎస్సార్ జిల్లా
- నిరసనల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు
- సీబీఐ పక్షపాతంతో వ్యవహరిస్తోందని మండిపాటు

కడప కార్పొరేషన్ : కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేయడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భగ్గుమన్నారు. సీబీఐ పక్షపాత ధోరణితో ఏకపక్షంగా విచారణ చేస్తోందని మండిపడుతూ ఉమ్మడి వైఎస్సార్ జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. ఈ ఆందోళనల్లో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

- వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ కడప ఏడు రోడ్ల కూడలిలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. వైఎస్ అవినాష్‌రెడ్డిని వివేకా హత్య కేసులో ఇరికించేందుకు ఎంపీలు సీఎం రమేష్, రఘురామకృష్ణంరాజు, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి కుట్రపన్నారని ఆరోపించారు.
- పులివెందుల పూల అంగళ్ల సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సీబీఐ డౌన్...డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
- ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, ఏపీపీఎస్సీ మెంబర్ ఎన్. సుధాకర్‌రెడ్డి, కల్లూరు నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మైదుకూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో నిరసన తెలిపి సీబీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరంగరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అన్ని మండలాల ఎంపీపీలు పాల్గొన్నారు.
- జమ్మలమడుగులో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి పాతబస్టాండ్‌లో గాంధీ విగ్రహం వద్ద బైఠాయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల అభివృద్ధి చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.
- వేంపల్లిలో వైఎస్సార్ గెస్ట్ హౌస్ నుంచి బస్టాండు వరకూ శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.
- సింహాద్రిపురంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ సీబీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
- కమలాపురం పట్టణంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం మూడు రోడ్ల వద్ద బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అలాగే వీరపునాయునిపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.
- బద్వేల్‌లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారం నిర్మించారు. కార్యక్రమంలో ఆడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- రాజంపేటలో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి పాతబస్టాండు వరకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పాతబస్టాండు సర్కిల్‌లో సీబీఐ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మైదుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయశాఖ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి తదితరులు



కమలాపురం : నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రొద్దుటూరు: నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే రాచమల్లు తదితరులు



జమ్మలమడుగు: రోడ్డుపై బైఠాయించి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నిరసన



బద్వేలు: ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, పార్టీ శ్రేణులు



పులివెందుల; ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు
- పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, సబ్ కలెక్టర్



ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా ప్రార్థనలు చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు

రాయచోటి : రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ప్రభుత్వం, శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇఫ్తార్ విందును నిర్వహించారు. కలెక్టర్ గిరీషా పీఎస్, జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మానా అహమ్మద్, డీఆర్‌ఓ సత్యనారాయణ, ఆర్డీఓ రంగస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ ఎంతో పుణ్యకార్యమన్నారు. దేవుడి దయ, అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. కలెక్టర్ గిరీషా పీఎస్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశమన్నారు. ఎస్పీ గంగాధర్‌రావు మాట్లాడుతూ ఘనంగా ఇఫ్తార్ వేడుకలు జరపడం అభినందనీయమన్నారు. రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్‌అహమ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మిక, ప్రేమ, దయ, సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుబాళించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందుకు జిల్లా వ్యాప్తంగా ముస్లింలు భారీగా తరలివచ్చారు. సీనియర్ నాయకుడు జమాల్‌ఖాన్, మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, మునిసిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మదనపల్లె పార్టీ పరిశీలకుడు హబీబుల్లాఖాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్‌ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కరీముల్లా, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తబ్రేజ్, పీఆర్‌టీయూ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, ఎంపీపీలు జిల్లా సుదర్శన్ రెడ్డి,మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జెడ్పీటీసీలు మాసన వెంకటరమణ, వెంకటేశ్వరరెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాల్లో తీరని విషాదం

- పాలెంపల్లె వద్ద రోడ్డుప్రమాదం
- బైక్‌ను ఢీకొన్న లారీ
- ముగ్గురు యువకుల దుర్మరణం
- వీరంతా వరుసకు అన్నదమ్ములు
- శోకసంద్రంలో చెన్నూరు బెస్తకాలనీ



ప్రమాద స్థలంలో చెల్లాచెదురుగా మృతదేహాలు



మృతదేహాల వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు



వెంకట సురేష్



వెంకటేశ్



దినేష్ (ఫైల్)

చెన్నూరు : చేతికి అందివచ్చిన కుమారులను రోడ్డుప్రమాద రూపంలో మృత్యువు కబళించింది.పేద కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. కుటుంబానికి ఆసరాగా ఉన్న కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. మృతులు చిన్నాయన, పెద్దనాయన పిల్లలు..ముగ్గురు స్నేహితుల్లాగా ఉంటారు. చేపల వ్యాపారం చేసుకుని జీవనం సాగించేవారు. ఈ క్రమంలో శనివారం చేపల వ్యాపారం నిమిత్తం వెళ్లారు. తిరిగి ఆదివారం స్వగ్రామానికి బయలుదేరారు. పది నిమిషాల్లో గమ్యం చేరతారనగా విధి వక్రీకరించి మృత్యువు లారీ రూపంలో వారిని కబళించింది.పోలీసుల కథనంమేరకు వివరాలి ఉన్నాయి.

చెన్నూరు బెస్తకాలనీకి చెందిన రమణయ్య, నాగమ్మల కుమారుడు వర్ధిబోయిన దినేష్ (26), వెంకటేష్, వెంకట సుబ్బమ్మల కుమారుడు వర్ధిబోయిన వెంకట సురేష్(22), వెంకట రమణ, రమాదేవిల కుమారుడు వర్ధిబోయిన వెంకటేష్ (19) దాయాదులు.వీరిలో ఇద్దరు డిగ్రీ, మరొకరు ఇంటర్ వరకు చదివారు. చేపల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. శనివారం వారు ఒంటిమిట్ట, బెస్తపల్లి, కుడుమూరు గ్రామాల్లో చేపల వ్యాపార నిమిత్తం ద్విచక్రవాహనంలో వెళ్లారు. తిరిగి చెన్నూరుకు వస్తుండగా చెన్నైకి వెళుతున్న లారీ కడప–రాజంపేట బైపాస్‌రోడ్డులోని పాలెంపల్లె వద్ద ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్‌చేయబోయి బైక్‌ను ఢీకొంది. దీంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. లారీ డ్రైవర్ అతి వేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని పోలీసులు చెబుతున్నారు.పది నిమిషాల్లో గమ్యస్థానం చేరతారనగా యువకులు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనతో చెన్నూరు బెస్తకాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. యువకుల తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, కన్నీటి పర్యంతమయ్యారు. రిమ్స్ మార్చురీ వద్ద మృతదేహాలను కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు అధ్యక్షులు పులి సునీల్ కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డిలు పరిశీలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కడప, అర్బన్ : రోడ్డుప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు కడప రిమ్స్ వద్దకు ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి విచ్చేశారు. ప్రమాదం జరిగిన విధానాన్ని కడప రూరల్ సీఐ అశోక్ రెడ్డి, చెన్నూరు ఎస్ఐ శ్రీనివాసుల రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఏవైనా ఆర్థిక సహాయం వస్తుందా? లేదా అనే విషయంపై చర్చించారు. కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి మృతుల కుటుంబాలకు సహాయం అందించేలా కృషి చేయాలని పోలీసులకు సూచించారు.

పుష్పగిరి..ఆధ్యాత్మిక ఝురి

- హరిహరులు కొలువైన క్షేత్రం
- రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు
- 22న చందనోత్సవం
- 24న కల్యాణోత్సవం



పుష్పగిరిలోని శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆలయ ప్రధాన గోపురం



వైద్యనాథేశ్వర స్వామి మూల విరాట్



చెన్నకేశవస్వామి మూల విరాట్

వల్లూరు : జిల్లాలోని ప్రఖ్యాతి గాంచిన పుణ్య క్షేత్రాల్లో పుష్పగిరి ఒకటి. వల్లూరు మండలంలో వెలసిన ఈ క్షేత్రం చరిత్రాత్మకంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. శివ స్వరూపుడైన వైద్యనాథేశ్వరునికి ,విష్ణు స్వరూపుడైన చెన్న కేశవునికి నిలయమైన ఈ క్షేత్రం హరి హర క్షేత్రమై శివ కేశవుల మధ్య అభేదానికి ప్రతీకగా నిలుస్తోంది. భాస్కర క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన పుష్పగిరిలోని వైద్యనాథస్వామి ఆలయాన్ని చోళుల కాలంలో, చెన్న కేశవ స్వామి ఆలయాన్ని చాళుక్యుల కాలంలో నిర్మించారని చరిత్రకారుల అభిప్రాయం.

18 నుంచి బ్రహ్మోత్సవాలు

సాధారణంగా శైవ క్షేత్రాల్లో ఐదు రోజులు ,విష్ణు క్షేత్రాల్లో తొమ్మిది రోజులు బ్రహ్మోత్సవాలను నిర్వహించడం పరిపాటి. కానీ పుష్పగిరిలో శివ కేశవులిద్దరికీ 10 రోజులు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ప్రతి కార్యక్రమంలోనూ సాక్షాత్తూ శ్రీరామ చంద్రునిచే పూజలందుకున్న శ్రీ కామాక్షీ వైద్యనాథ స్వామికి ముందుగా, అనంతరం శ్రీ లక్ష్మీ చెన్న కేశవునికి పూజలు నిర్వహిస్తారు. ఈ నెల 18 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలలో 22 న జరిగే చందనోత్సవానికి, 23న అక్షతదియలో భాగంగా గరుడవాహన సేవ,24 న రెండు కళ్యాణోత్సవాలు , 25 న రెండు రథోత్సవాలు జరుగుతాయి. , 27 వ తేదీన జరిగే చక్రస్నానం, పుష్పయాగాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు.

- శ్రీ కామాక్షీ వైద్యనాథేశ్వరునికి ఈ నెల 18 న సాయంత్రం గణపతి పూజ, అఖండ దీపారాధన, పుణ్యాహవచనం, అంకురార్పణ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ అనువంశిక ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఈవో మహేశ్వర్ రెడ్డి, ప్రధాన అర్చకులు పి. అఖిల్ దీక్షితులు తెలిపారు. 19 న ఉదయం రుద్రాభిషేకం, కుంకుమార్చన, అగ్ని ప్రతిష్టాపన ,నవ కళశ స్థాపన, ధ్వజారోహణం జరుగుతాయి. సాయంత్రం తిరుచ్చి వాహన సేవ, 20న అభిషేకాలు, కుంకుమార్చన , సాయంత్రం సింహవాహన సేవ ఉంటుంది. 21 న కుంకుమార్చన, నిత్య హోమం జరుగుతాయి. సాయంత్రం పురుషాన్ మృగ వాహన సేవ ఉంటుంది. 22 న సాయంత్రం నెమలి వాహన సేవ, 23న అక్షయ తదియ, రాత్రి నంది వాహన సేవ ఉంటుంది. 24న ఉదయం 10 గంటలకు శ్రీ కామాక్షీ వైద్యనాథులకు ముత్యాల తలంబ్రాలతో కల్యాణోత్సవం జరుగుతుంది. 25న ఉదయం 7 గంటలకు రథోత్సవం, 26 న ప్రత్యేక పూజలు, 27 న త్రిశూల స్నానం, పూర్ణాహుతి ,ధ్వజావరోహణం జరుగుతాయి.
- శ్రీ లక్ష్మీచెన్న కేశవ స్వాములకు 18న విష్వక్సేన, మేదినీ పూజ, అంకురార్పణ జరుగుతాయి. 19న ఉదయం తోమాల సేవ, రాత్రి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్టాపనం ,నవ కళశ స్థాపన, నవ కుంభారోహణ, ధ్వజారోహణం, భేరీ పూజ, పంచ సూక్త హోమం జరుగుతాయి. రాత్రి తిరుచ్చి వాహన సేవ వుంటుంది. 20 న రాత్రి గజ వాహన సేవ , 21న ఉదయం అష్టోత్తర కళశాభిషేకం, రాత్రి పెద్ద శేష వాహన సేవ వుంటుంది. 22 న ఉదయం స్వామి వారికి చందనోత్సవం, రాత్రి హనుమంత వాహన సేవ వుంటుంది. 23 న అక్షయ తదియ రోజు ఉదయం పూలంగి సేవ, రాత్రి 11 గంటల నుంచి గరుడ వాహన సేవ ఉంటుంది. 24న ఉదయం పంచామృత స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 గంటలకు ముత్యాల తలంబ్రాలతో శ్రీ దేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కల్యాణం జరుగుతుంది. అనంతరం ఊంజల్ సేవ నిర్వహిస్తారు. రాత్రి గజ వాహన సేవ ఉంటుంది. 25 న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ లక్ష్మీ చెన్న కేశవస్వామి రథోత్సవం జరుగుతుంది. 26 న రాత్రి అశ్వవాహన సేవ, 27 న తీర్థవాసి చక్ర స్నానం, పూర్ణాహుతి, ధ్వజావరోహణం జరుగుతాయి.
- 23 వ తేదీన అక్షయ తదియ రోజు సాయంత్రం 5 గంటల నుండి భారతి సిమెంట్ వారి సౌజన్యంతో ఫ్లడ్ లైట్ల వెలుగులో అఖిల భారత ఒంగోలు జాతి ఓల్డ్ కేటగిరీ వృషభ రాజములతో బండ లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అడవి దుప్పికి చికిత్స



దుప్పికి చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

చిట్వేలి : దారి తప్పి పొలాల్లోకి వచ్చి గాయపడిన అడవి దుప్పికి అధికారులు వైద్య చికిత్స చేయించారు. ఆదివారం కొత్తబస్టాండ్ ప్రాంతంలోని ముళ్లపొదలలో దుప్పి ఉన్నట్టు గుర్తించిన స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. ముళ్లపొదల సమీపంలో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలోకి దుప్పిదూరడంతో సమాచారం తెలుసుకున్న అటవీ అధికారులు పట్టుకున్నారు. దానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించి అడవిలో వదిలేసినట్లు ఎఫ్ఎస్ఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE : CITY CIVIL COURT: AT HYDERABAD
O.S.NO. 1017 OF 2019

Between:-
Shaik Khaja Rahamatullah, S/o Shaik Mahboob, aged 48 yrs, R/o No. 9-4-131/1/N/26 on Plot No. 26, Survey No. 148/1, Neeraja Colony, Tolichowki, Hyderabad-500008 Telangana State.
...Plaintiffs
AND
1.Devireddi Sanjeeva Reddy, S/o Ramsubba Reddy, Aged 50 Yrs. R/o D.No. 4-10-359, Near Sriram theatre, Pulivendula, Kadapa District. Andhra Pradesh-516390.
...Defendants

The Plaintiff has filed this OS against the defendants to declare the AGPA dated 21.05.2009 vide document no. 1855/2009 executed in favour of the 1st defendant and also the consequent registered sale deed 24.12.2013 bg no. 5381/2013, on the file of Sub Registrar Office, Banjara Hills as null and void and not binding on the Plaintiff, to declare the plaintiff as the absolute owner of the suit schedule property and to grant perpetual injunction restraining the defendants, their agents, servants, relatives or any person or persons claiming through them from interfering with the plaintiff's possession and enjoyment over the suit schedule property in any form Including taking any coercive measures to evict the plaintiff from the same

Schedule of the Property
All that place and parcel of the residential house ground+ 2 floors bearing No. 9-4-131/1/N/26 on Plot No. 26, in Survey No. 148/1, admeasuring 200 Sq.yards or 167.22 Sq mtrs situated at Neeraja Colony, Tolichowki, Hyderabad -Telangana State, bounded on: NORTH: H.No. 9-4-131/N/25 SOUTH: Road, EAST: Road, WEST: H.No. 9-4-131/N/21
The OS is posted on 24.4.2023 for appearance. Objections if any may be filed by 10.30 AM on 24.4.2023.
// By order of the Honourable Court//
V.R.N.Prashanth, Advocate, 6-3-533-535, Villa No.7, Pavani Villas, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-82. Ph: 9989019530.

ఘన చరిత.. పవిత్రత

దివ్య ఖురాన్ అవతరించిన రేయి షబేఖదర్

మదనపల్లె సిటీ : ముస్లింల దివ్య గ్రంథమైన 'దివ్య ఖురాన్' అవతరించిన రేయి షబే ఖదర్. దీనిని పురస్కరించుకుని బుధవారం నుంచి 'తాఖ్‌రాత్' ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. రంజాన్ మాసం(ఇస్లాం క్యాలెండర్ ప్రకారం)లో చివరి పది రోజుల్లోని 21,23,25,27,29 వ రాత్రుల్లో ఏదేని ఓ రాత్రిలో 'షబేఖదర్' ఉంటుంది. ఆ రేయి అత్యంత పవిత్రమైన రేయి. షబేఖదర్‌లో ప్రార్థనలు చేసిన వారికి అధిక పుణ్యం లభిస్తుంది. దీనిని సూచిస్తూ దివ్య గ్రంథమైన 'ఖురాన్'లో ఇన్నా అన్‌జల్ నాహు । అను ఓ ప్రత్యేక సూరా కలదు. దివ్య గ్రంథమై ఖురాన్‌ను ఒక విశ్వత కలిగిన రేయిలో దివి నుంచి భువిపైకి అవతరింపజేయడం జరిగింది. ఈ రేయి చాలా పవిత్రమైనది. వెయ్యి రాత్రుల కంటే పవిత్రమైనది. 'షబేఖదర్' మహిమ గల రాత్రి. ఈ రేయిలో దివి నుంచి దైవదూతలు భువిపైకి చేరుకుని ఉపవాసదీక్షపరులు చేసే ప్రార్థనలు సార్థకతకు తోడ్పాటునందిస్తారని దివ్య ఖురాన్ చెబుతోంది.షబేఖదర్ తాఖ్‌రాత్‌లను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉపవాసదీక్షపరులు రాత్రంత ప్రార్థనలు,దివ్య ఖురాన్ పారాయణం చేస్తారు. విశ్వమానవాళి సంక్షేమం, విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.



దివ్యఖురాన్ పారాయం చేస్తున్న చిన్నారులు

మహిమ గల 'తాఖ్‌రాత్'లు



రంజాన్ మాసంలోని చివరి పది రోజుల్లో సంభవించే బేసి సంఖ్య రాత్రులను తాఖ్‌రాత్‌లు అంటారు. ఇందులోని ఏదేని ఓ రాత్రి షబేఖదర్ కలదు. ముస్లింలు ఈ ఐదు రాత్రుల నుంచి షబేఖదర్‌ను అన్వేషించాలి. విశ్వాంతితో పాటు దేశం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలి. పేదలకు ధాన,ధర్మాలు చేయాలి. జకాత్ రూపంలో పేదలను ఆదుకోవాలి. అదే రంజాన్ ఆశయం.

- హాఫీజ్ ఇక్బాల్ సాహెబ్, ప్రభుత్వ సర్‌ఖాజీ, మదనపల్లె.

దైవమిచ్చిన వరం.. ఫిత్రా

ప్రతి వ్యక్తి పేరిట కొంత మొత్తం అందజేత

మదనపల్లె సిటీ : ధనికులతో సమానంగా.. పేద వర్గాలు కూడా జీవనం గడపాలి. ప్రత్యేకంగా పవిత్ర రంజాన్ పండుగను ఎలాంటి ఆర్థికపరమైన లోటుపాట్లు లేకుండా జరుపుకోవాలి. ఇది ఇస్లాం తత్వం. అలాగే సమానత్వంతో కూడిన జీవనాన్ని నిర్దేశిస్తోంది. దాన, ధర్మాలకు ధార్మిక సత్కార్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో పేదవర్గాలకు చేయూతనందించేందుకు దేవుడు ఇచ్చిన వరం 'ఫిత్రా'. ఈదుల్ ఫితర్(రంజాన్) పండుగకు ముందే ఈ దానాన్ని పేదలకు చెల్లించాలంటూ ముస్లింలను ఆదేశించింది. ఫిత్రా దానాన్ని ప్రతి ముస్లిం పాటించాలంటూ ఇస్లాం నిర్దేశించింది. ఫిత్రా అనే పదానికి అర్థం తనతోపాటు ఇతరులకు సంతోషాన్ని ఇవ్వడం . ఈ నేపథ్యంలో ప్రతి వ్యక్తి పేదలకు దానం చేయాలని ఇస్లాం ఆదేశించింది. ఒక కుటుంబంలో ఎంత మంది కుటుంబ సభ్యులు ఉన్నా.. అందరి పేరిట పేదలకు దానం చేయాలని సూచించింది. రంజాన్ పండుగ రోజున ప్రత్యేక నమాజు ఆచరించక ముందే ఫిత్రా చెల్లించాలంటూ ఆదేశించింది. ఇది ఒక విధిగా నిర్దేశించింది. దానం విధిగా మారడానికి హదీసులో ఇలా ఉంది. ఉపవాసి చిన్న చిన్న పొరపాట్లకు దూరం చేయడానికి పేదవారికి కూడా అందరితో కలిసి పండుగను ఘనంగా జరుపుకోవడానికి దానం ఉపయోగపడుతుంది. ఉపవాస దీక్ష సమయంలో దీక్షాపరుని చెడు తలంపును, చెడు ఆలోచనలను, నోటి నుంచి వెలువడే అసత్యాలు.. వంటి పొరపాట్లన్నీ క్షమార్హం అవుతాయంటూ మహ్మద్ ప్రవక్త (సల్లెల్లాహు అలైహివ సల్లం) చెప్పినట్లు ప్రభుత్వ సర్‌ఖాజీ హాఫీజ్ ఇక్బాల్‌అహ్మద్ తెలిపారు.

ఎవరు.. ఎవరికి చెల్లించాలి

సామాన్యుల నుంచి తమ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా అందరూ చెల్లించాలి. తమ కంటే తక్కువ స్థాయిలో ఉన్న వారికి ఇవ్వాలి. సరుకులు లేదా నగదు రూపంలో చెల్లించాలని నిర్దేశించారు. పేదలు, సామాన్యుల నుంచి ధనికుల వరకు వారు చెల్లించే మొత్తం పెరుగుతూ ఉంటుంది. వారి స్థాయిని బట్టి మారుతుంది.

- కుటుంబంలో ఎంత మంది ఉన్నా ప్రతి వ్యక్తి పేర దానం చేయాలి.
- పేదవర్గాలకే కాకుండా పేద విద్యార్థులు చదువుకునే మదర్సాలకు సైతం సమకూర్చవచ్చు.

ఫిత్రా దానం వివరాలు

వ్యక్తి ఆర్థిక పరిస్థితి	సరుకు	ఒక్కొక్కరు ఇవ్వాల్సిన మొత్తం (రూ.లలో)
సామాన్యులు, పేదలు	2 కిలోల 50 గ్రా గోధుమలు	80
ఎగువ మధ్య తరగతి ప్రజలు	3.50 కిలోల బార్లీ	245
ఉన్నత వర్గాలు	3.50 కిలోల ఖర్జూరాలు	980
ధనికవర్గాలు	3.50 కిలోల ఎండు ద్రాక్ష, మసాల ద్రవ్యాలు	1050

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

పెద్దమండ్యం : ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఇంటికి వచ్చి అదృశ్యం కావడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.వెంకటేష్ ఆదివారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దిగువపల్లె పంచాయతీ వడ్డివంకతండాకు చెందిన మునేనాయక్ కుమార్తె నందిని (14) గాలివీడులోని కేజీబీవీలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇటీవల ఇంటర్మీడియెట్ పరీక్షలు రాసి ఇంటికి వచ్చింది. ఈ నెల 13న రాత్రి ఇంటి నుంచి కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో విద్యార్థిని తండ్రి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

సిద్దవటం : శాఖరాజుపల్లె రెవన్యూ గ్రామంలో 6 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలుగుదేశం నాయకుడు ఆక్రమిస్తుండటంతో తమ సిబ్బంది అడ్డుకున్నారని తహసీల్దారు శంకర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని శాఖరాజుపల్లె రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 422లో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని టీడీపీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చలమయ్య యాదవ్ ఆక్రమించుకొని కంచె ఏర్పాటుకు పోల్స్ నాటుతుండంతో తెలుసుకున్న తమ సిబ్బంది తమకు సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే స్పందించి గ్రామ రెవెన్యూ సహాయకులచే పోల్స్‌ను తొలగించామని ఆయన అన్నారు.



భూమి ఆక్రమించేందుకు ఏర్పాటు చేసిన పోల్స్‌ను తొలగిస్తున్న వీఆర్ఏ

ఎస్ఈబీ విస్తృత దాడులు

మదనపల్లె : మండలంలోని నారమాకులతండాలో ఎస్ఈబీ అధికారులు ఆదివారం ఉదయం విస్తృతంగా దాడులు నిర్వహించారు. 60 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, 300 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. అలాగే 16 టెట్రాప్యాకెట్ల కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ శ్రీహరిరెడ్డి తెలిపారు. మండలంలోని మాలేపాడు-దొనబైలు మార్గంమధ్యలో దేవళంపల్లె బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా ఉన్నటువంటి సుంకర గోపాలకృష్ణ(27)ను తనిఖీ చేయగా, అతడి వద్ద నుంచి 8పీఎం విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ వీఎస్ఓపీ బ్రాందీ ఒక్కొక్కటి 180 మి.లీ. కలిగినవి మొత్తం 16 టెట్రాప్యాకెట్లను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు. నారమాకులతండా అటవీప్రాంతంలో వేర్వేరు చోట్ల విస్తృతంగా జరిపిన తనిఖీల్లో 60 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడంతోపాటుగా సారా ఊటను ధ్వంసం చేశామన్నారు. నారమాకులతండాకు చెందిన ఎం.చంద్రానాయక్ భార్య ఎం.శిరీషాను అరెస్ట్ చేశామని, అదే గ్రామానికి చెందిన మరో నిందితుడు ఎం.శంకర్‌నాయక్ కుమారుడు ఎం.రవినాయక్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయాడని, త్వరలోనే అరెస్ట్ చేస్తామని చెప్పారు. దాడుల్లో ఎస్ఐలు అంజాద్‌బాషా, రాజశేఖర్, బోర్డర్ పెట్రోలింగ్ పార్టీ సిబ్బంది త్రిపురేంద్రుడు, హరికుమార్, చంద్రశేఖర్, దామోదర్, ప్రసన్నకుమార్, రూప్‌కుమార్, జబీనా తదితరులు పాల్గొన్నారు.



నాటుసారా, స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్న ఎస్ఈబీ అధికారులు

ఉత్సాహంగా చదరంగం పోటీలు

కడప స్పోర్ట్స్ : కడప నగరం మస్తాన్‌వలి వీధిలోని చదరంగం హాల్‌లో ఆదివారం నిర్వహించిన అష్రఫ్-ప్రసన్న మంత్లీ ట్రోఫీ జిల్లా స్థాయి చదరంగం పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలను జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి బి. అనీస్‌దర్బారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన సీనియర్ రేటింగ్ క్రీడాకారుల పేరుతో మంత్లీ ట్రోఫీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

టోర్నమెంట్‌లలో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అనంతరం పోటీలు నిర్వహించారు. కమలాపురానికి చెందిన భగతీశ్వర్‌రెడ్డి ప్రథమ స్థానం, శ్రీకాంత్ (ద్వితీయ), ప్రభుదేవా (తృతీయ), లాస్యశ్రీ (4వ స్థానం), పృథ్వీరాజ్ (5వ స్థానం), సుందరరాజ (6వ స్థానం), రెడ్డిపవన్ (7వ స్థానం), ప్రణవ్‌రెడ్డి (8వ స్థానం), నజీర్ (9వ స్థానం), లిఖిత్ (10వ స్థానం) సాధించారు. అనంతరం విజేతలకు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ జి.విశ్వనాథరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ రామ్‌లక్ష్మణ్, కోచ్ తబస్సుమ్ పాల్గొన్నారు.



విజేతకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

మాకు న్యాయం చేయండి

మదనపల్లె : మా కుమార్తెకు న్యాయం చేయాలని పుంగనూరు మండలం చంద్రమాకులపల్లెకు చెందిన సూర్యనారాయణరెడ్డి కోరారు. కుటుంబ వ్యవహారాలకు సంబంధించిన ఆస్తి వివాదాలను పరిష్కరించుకునేందుకు రావాల్సిందిగా కోరి, తీరా వెళ్లాక తమపై దాడి చేసి పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టారని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. తన కుమార్తె హేమశ్రీ నిమ్మనపల్లె మండలం చింతపర్తివారిపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి పెద్దల అనుమతితో ప్రేమవివాహం చేసుకున్నారన్నారు. బెంగళూరులో కాపురం సాగిస్తున్న సమయంలో ఇరువురి మధ్య మనస్పర్థలు ఏర్పడి కోర్టు ద్వారా మార్చి 20న విడాకులు పొందారన్నారు. అయితే భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఉన్నప్పుడు కొనుగోలు చేసిన ఆస్తులకు సంబంధించి భాగపరిష్కారాలు జరగలేదన్నారు. ఐదు రోజుల క్రితం భాస్కర్‌రెడ్డి అతని తండ్రి ఓబుల్‌రెడ్డి ద్వారా తమకు ఫోన్ చేయించి, కుమార్తె హేమశ్రీకి సంబంధించిన ఫర్నీచర్, ఇతర సామగ్రి తీసుకుని వెళ్లాల్సిందిగా కోరారన్నారు. దీంతో తాము చింతపర్తివారిపల్లెకు వెళితే ముందస్తు పథకం ప్రకారం తమపై దాడి చేశారని సూర్యనారాయణరెడ్డి ఆరోపించారు.

దాడిలో తనకు, కూతురికి తీవ్ర గాయాలయ్యాయని, నిమ్మనపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. తమ కూతురికి రావాల్సిన వాటాను ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకే తమపై పథకం ప్రకారం దాడి చేసి పోలీస్‌స్టేషన్‌లో తమపై తప్పుడు కేసులు పెట్టించారన్నారు. పోలీసులు ఇరువురి వద్ద కేసులు తీసుకున్నారే తప్ప ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. పోలీసులు ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి, న్యాయపరంగా తమ కుమార్తెకు రావాల్సిన ఆస్తిని ఇప్పించాల్సిందిగా వేడుకున్నారు.



మాట్లాడుతున్న సూర్యనారాయణరెడ్డి

సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE
- కండిషన్‌లోని కాలేజీబస్సులు మహేంద్ర మోడల్ 2011-40 సీట్లు, 2012- 30 సీట్లు, 2013 - 40 సీట్లు, అశోక్ లైలాండ్ 3 బస్సులు మోడల్ 2014 - 50 సీట్లు అమ్మబడును. సెల్: 93966 96668. [N-1231407]

EDUCATION

PARAMEDICAL
- B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-490]

REAL ESTATE

TO-LET
- House for Rent (Office purpose) Ground Floor & Upstair, 3 Car Parking 20-965 Co-operative Colony, Near Police Ghest House, Kadapa. Cell: 9448174104. [C-1161623]

PLOT FOR SALE
- పులివెందుల ముద్దనూరు రోడ్డు P.W.D. కాలని ఎదురుగా శ్రీమహా లక్ష్మమ్మ గుడి రోడ్డు 30x35 మూరల స్థలం అమ్మబడును. సంప్ర: 9490836179 [H-781570]

SERVICE

CHANGE OF NAME
- I, AHMED MASTHAN SAHIB (OLD NAME), R/o, H.No. 4/45A, USMAN NAGER, RAJAMPET (P),(M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS SHAIK AHMAD BASHA (NEW NAME), S/o. SHAIK MASTHAN BUDAN SAHIB. [C-1788]
- I, Thalari Venkata Narayana S/o Talari Venkaiah Indian Hindu residing at D.No.3/79, Nadarapeta Vil, YSR Dist, A.P-516474. Changed my name as Talari Venkata Narayana. [T-9319]

బంగారం కొనబడును
- మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిజిస్టర్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647 [V- 6117]

BUSINESS OFFER
- Housing Loans Mortgage Loans అతి తక్కువ వడ్డీకి ఇప్పించబడును. కడప జిల్లాలో ఎక్కడ అన్నా చేయబడును. శ్రీ SR అసోసియేట్స్, నియర్ విజయదుర్గా టెంపుల్, కడప. Ph: 6281438341. [C-784774]
- టైలరింగ్ : మీ ఇంటి వద్దకే పని ఇస్తాం కుట్టి ఇవ్వండి. నెల నెల ఆదాయం పొందండి. అనేక చేతి పనులు ప్యాకింగ్‌లు కూడా కలవు. ఫోన్: 72878 04086, 73864 14014 [V-794451]

WANTED
- ప్రముఖ డెంటల్ ల్యాబ్ వారికి మదనపల్లి, రాయచోటి, కడప నందు డెలివరి బాయ్స్ పార్ట్‌టైమ్‌గా పనిచేయుటకు బాయ్స్ కావలెను. సంప్ర:9440254560, 8790704560. [C-784875]
- Female Telecallers/ Receptionist Required For Abroad Education Fly Graduate, Kadapa. Phone:9989353592 /9989912162. [C-784874]
- HP గరిశా గ్యాస్ ఏజెన్సీలో పని చేయుటకు ఆఫీస్ స్టాఫ్ కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ, జీతం: 10,000. సంప్ర: 7893627480. [C-784784]
- ప్రముఖ HARVESTERS (వరికోత మిషన్) నందు పనిచేయుటకు టెక్నీషియన్ (మెకానిక్) కావలెను. అర్హత: ITI పైన, ప్రొద్దుటూరు. సంప్ర: 9398333328. [C-784880]
- WANTED FACULTY (2023-24) for a well reputed E.M. School in Kadapa Town. *Principal, *Administrative In-charge, *Primary Teachers (I to V), *Subject Teachers (VI to X). Contact: 9182856272, 9000738851. [C-784773]
- ప్రొద్దుటూరులోని ప్రముఖ పైపుల ఫ్యాక్టరి నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. జీతం:10,000. సంప్ర: 9666654955. [C-784872]
- సుధాకర్ టైల్స్ స్టూడియో నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. జీతం: 10 వేలు, సంప్ర: 2 టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు. సెల్. 9858089089. [C-784883]
- VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th-డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7993583999 [HA-46]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [H-793413]
- WANTED BANK FIELD Verification Executives : Thamballapalle, Madanapalle, Gurramkonda, Mulakalacheruvu, Cont : 72888 03402, 77939 10928. [NA-5500]
- మదనపల్లి బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో పని చేయుటకు ఆఫీస్ బాయ్స్, ప్యాకింగ్ హెల్పర్స్ & అటెండర్స్ కావలెను, జీ:10,000, వ:20-35, PF, ESI, కలదు, 9989139239, 7396016024. [T-1201088]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785852]
- అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99503 [G-548]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705944423
9705907418
9010223797
9010072409

చికిత్స కోసం వెళ్తూ.. అనంత లోకాలకు

- రామాపురం రోడ్డు ప్రమాదంలో మృతులంతా బద్వేలు వాసులే
- నాలుగుకు చేరిన మృతుల సంఖ్య
- ముగ్గురిది ఒకే కుటుంబం

బద్వేలు అర్బన్/రామాపురం : అనారోగ్యానికి గురైన ఓ మహిళకు చికిత్స చేయించేందుకు వెళుతూ శనివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగి నలుగురు మృత్యువాత పడ్డారు. ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందగా, మరొకరు ఆదివారం తెల్లవారుజామున కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మరణించారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లె క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన వారు వైఎస్సార్ జిల్లా బద్వేలు వాసులే. వీరిలో లక్షుమ్మ, నరసయ్య, చిన్నక్క ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా, రాజమోహన్‌రెడ్డి వారికి సన్నిహితుడు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని మార్తోమానగర్‌కు చెందిన పెనుమాలలక్షుమ్మ (62)కు నెల రోజుల క్రితం పక్షవాతం సోకి కాలు, చేయి పడిపోవడంతో చికిత్స నిమిత్తం చిత్తూరు జిల్లాలోని విరుపాక్షపురానికి తీసుకెళ్లి పసరు తాపించుకుని వచ్చారు. తిరిగి 15 రోజుల తర్వాత చికిత్సకు తీసుకురావాలని అక్కడి వైద్యులు సూచించారు. దీంతో శనివారం రాత్రి 9 గంటలకు లక్షుమ్మ, మార్తోమానగర్‌లోనే నివసించే ఆమె కుమారుడు పెనుమాల నరసయ్య (46), గోపవరం మండలం చెన్నవరం గ్రామంలో ఉండే లక్షుమ్మ చెల్లెలు కూరుమిట్ల చిన్నక్క (59), నరసయ్య కుమారుడు పెనుమాలహర్షవర్ధన్‌లు వారి సన్నిహితుడైన పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన మట్లిరాజమోహన్‌రెడ్డి (31) అందరూ కలిసి కారులో విరూపాక్షపురానికి బయలుదేరారు. శనివారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో రామాపురం మండలంలోని కొత్తపల్లె క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న మరో కారు ఢీకొనడంతో.. సంఘటన స్థలంలోనే లక్షుమ్మ, నరసయ్య, రాజమోహన్‌రెడ్డి మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన చిన్నక్క, హర్షవర్ధన్‌లను కడప రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చిన్నక్క కూడా మృతి చెందింది. ప్రస్తుతం హర్షవర్ధన్ కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా మృతి చెందిన లక్షుమ్మ పాలు పోసుకుంటూ జీవనం సాగించేది. ఈమెకు భర్త పెంచలయ్య ఉన్నాడు. నరసయ్య పెయింటర్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. చిన్నక్క వ్యవసాయ కూలీగా పని చేస్తుండగా, ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడటంతో పట్టణంలోని మార్తోమానగర్‌లో, గోపవరం మండలంలోని గట్టుపల్లె, రాచాయపేట గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.



సంఘటన స్థలంలో పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ గంగాధరరావు



లక్షుమ్మ (ఫైల్)



నరసయ్య (ఫైల్)



చిన్నక్క (ఫైల్)



రాజమోహన్‌రెడ్డి (ఫైల్)

సాయంగా వెళ్లి మృత్యువాత

గోపవరం మండలం గట్టుపల్లె గ్రామానికి చెందిన మట్లిరాజమోహన్‌రెడ్డి గత కొన్నేళ్లుగా తల్లిదండ్రులతో కలిసి పట్టణంలోని గాంధీనగర్‌లో నివసిస్తున్నాడు. ఈయన ఓ ప్రభుత్వ మద్యం దుకాణంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. ఈయనకు ఏడాదిన్నర కిందట భవాని అనే యువతితో వివాహం కాగా వీరికి 8 నెలల కుమార్తె ఉంది. రాజమోహన్‌రెడ్డి స్వగ్రామమైన గట్టుపల్లె లక్షుమ్మకు కూడా స్వగ్రామం. 20 ఏళ్ల క్రితం లక్షుమ్మ బద్వేలుకు వచ్చి స్థిరపడినప్పటికీ రాజమోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉంటోంది. ఈ నేపథ్యంలో లక్షుమ్మకు పక్షవాతం సోకడంతో తన సొంత కారులో సాయం చేసే ఆలోచనతో రాజమోహన్‌రెడ్డి కూడా విరూపాక్షపురానికి బయలుదేరాడు. అనుకోని ప్రమాదంతో రాజమోహన్‌రెడ్డి మృతి చెందడంతో గాంధీనగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. పెళ్లయిన ఏడాదిన్నరకే భర్త దూరమవడంతో భవాని రోదనలు మిన్నంటాయి. కాగా రాజమోహన్‌రెడ్డి వారి కుటుంబ మొత్తానికి ఒక్కడే కొడుకు కావడం గమనార్హం.

సంఘటన స్థలం పరిశీలన

రామాపురంలో రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు, అడిషనల్ ఎస్పీ రాజకమల్, డీఎస్పీ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదంపై సీఐ వరప్రసాద్, ఎస్ఐ కొండారెడ్డిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు. మృతులకు నివాళులర్పించి, బాధిత కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు.

జాతి సంపదలు.. వారసత్వ కట్టడాలు

- నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

కడప కల్చరల్ : భూమాతకు పెట్టిన శ్వేత కిరీటం తాజ్‌మహల్. దేశం దృఢత్వానికి ప్రతిరూపం ఢిల్లీలోని ఎర్రకోట. భారతజాతి ఔన్నత్యానికి నిదర్శనం కుతుబ్ మినార్. కుతుబ్‌షాహి రాజుల ప్రజా సంక్షేమ కాంక్షకు నిదర్శనం చార్మినార్. ఈ అద్భుత చారిత్రక వారసత్వ కట్టడాలను పరిక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై కూడా ఉంది. ఏటా ఏప్రిల్ 18న ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని నిర్వహించుకుంటూ వారసత్వ సంపద పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి జరుగుతోంది. మన జిల్లాలోని వారసత్వ సంపద పరిస్థితిపై ప్రత్యేక కథనం.

ఘన సంపద

మన పూర్వీకులు కాపాడి అయాచిత వరంగా మనకు అందించిన అత్యంత విలువైన సంపద వారసత్వ కట్టడాలు. ప్రపంచంలోని ఘనమైన వారసత్వ సంపద వైఎస్సార్ జిల్లాలో కూడా చెప్పుకోదగిన స్థాయిలో ఉంది. అంతర్జాతీయ స్థాయి గండికోట, మట్లిరాజుల ప్రాభవం తెలిపే సిద్దవటం కోట, దానవులపాడు జైన శిథిలాలు, నందలూరు బౌద్ధారామాలు, చింతకుంట ఆదిమానవుని చిత్రాలు, అన్నమయ్య జిల్లాలోని సుండుపల్లె మండలం దేవవాండ్లపల్లెలోని పాండవగుళ్లు తదితరాలు అత్యంత విలువైన జాతీయ సంపదగా భావిస్తున్నారు. వీటిలో సిద్దవటం కోట క్రమంగా శిథిలమవుతూ ఉంది. ఎప్పటికప్పుడు పురావస్తుశాఖ జాగ్రత్తలు వహిస్తూనే ఉన్నా ప్రజల్లో వాటి పట్ల అవగాహన లేకపోవడం, ఆ కట్టడాల పట్ల శాపంగా మారుతోంది. చింతకుంట ఆదిమానవుని చిత్రాలను రక్షిత ప్రాంతంగా ఇటీవల పార్లమెంటు ప్రకటించడం సంతోషకరం. అలాగే గండికోట, అన్నమయ్య జిల్లాలోని పాండవ గుళ్లలను ప్రపంచ వారసత్వ కట్టడాలుగా ప్రకటిస్తే రక్షణ పరిధిలోకి వచ్చే అవకాశం ఉంది. వందేళ్ల భూగర్భంలో దాగి ఉండి ఇటీవలే వెలుగు చూసిన సిద్దవటం జ్యోతిక్షేత్రం ఆలయాలు.. ఆ సంతోషం తీరకముందే ప్రజల నిర్లక్ష్యం, అవగాహన లోపం కారణంగా కళ్ల ముందే కూలిపోతుండటం బాధాకరం. కడప నగరంలోని దిశ పోలీసుస్టేషన్ పక్కన గల కోట బురుజులతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇంకా నాటి ప్రాభవాన్ని తెలుపుతున్న బురుజులను కూడా కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను పురావస్తు ప్రేమికులు గుర్తు చేస్తున్నారు.



జ్యోతి (సిద్దవటం) గ్రామంలో శిథిల స్థితిలో అపురూపమైన ఆలయాలు

భాష, సంస్కృతి, వారసత్వం

కనిపించకుండా పోయిందని శతాబ్దాల పాటు బాధపడిన జిల్లా వాసులకు కలమల్ల శాసనం ఆ గ్రామంలోనే ఉందన్న విషయం ఇటీవల తెలిసి ఎంతో సంతోషించారు. అప్పట్లో దాని రక్షణపై హడావుడి జరిగినా.. దాని రక్షణకై తీసుకున్న చర్యలు కనిపించవు. వాతావరణ మార్పులతో దాని రూపురేఖలు చెదిరిపోకముందే దాన్ని రక్షించుకోవాల్సిన అవసరముంది. దీంతోపాటు అక్కడున్న మరికొన్ని అదే స్థాయి శాసనాలు, ఎర్రగుడిపాడు శాసనాలు మన భాష, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలుగుభాషకు వైఎస్సార్ జిల్లా వారసత్వమిచ్చిందని ఈ శాసనాలు గర్వంగా చాటి చెబుతున్నాయి.

అద్భుతమైన శిల్పసంపద

వైఎస్సార్ జిల్లాలోని పుష్పగిరి, గండికోట, సిద్దవటం, అన్నమయ్య జిల్లాలోని ఒంటిమిట్ట, నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయం తదితర ప్రాంతాలు అద్భుతమైన శిల్పసంపదకు ఆలవాలంగా నిలిచి ఉన్నాయి. వాటిని చెక్కుచెదరకుండా భావితరాలకు అందించగలిగితే మన బాధ్యతను సక్రమంగా నెరవేర్చిన వారమవుతాం. ఈ ప్రాంతాల రక్షణకు పురావస్తుశాఖ ద్వారా ప్రభుత్వం కృషి చేస్తూ ఉంది. ఈ కృషికి చరిత్ర, వారసత్వ అంశాల అభిమానులు, చరిత్రకారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.